యూనిట్ 1

# 3. పసందైన పాయసం

**చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి**



© SCERT not to be republished

★ చిత్రం చూడండి. చిత్రంలో ఏం జరుగుతూ ఉందో చెప్పండి.

★ ఇలాంటివి మీ ఇండ్లలో జరుగుతుంటాయా? ఎప్పుడెప్పుడు?

★ చిత్రంలోనివారు ఏమేమి తినుబండారాలు చేస్తున్నారు? మీకు ఏవేవంటే ఇష్టం?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా పదాలు - అర్థాలు అన్న పట్టికలో చూసి తెలుసుకోండి.

అమ్మా! అమ్మా!'' అంటూ పిలిచింది మానస. 'ఏమిటే!'' అని వంటింట్లోనుంచి జవాబిచ్చింది అమ్మ. ''అమ్మా! నిన్న రజియా, స్కూలుకు పాయసం తెచ్చింది. లంచ్-టైములో మా అందరికీ పెట్టింది. చాలా బాగుంది. మనం కూడా పాయసం చేసుకొందామా!'' అంది మానస.



''పాయసం చేయడం తేలికే మానసా! ఇప్పుడే చేస్తాను; సరేనా!'' అంది అమ్మ. ''పాయసం చెయ్యాలంటే ఏమేమి కావాలమ్మా?'' అని అడిగింది మానస. ''అదుగో ఆ డబ్బాల్లో సేమియా, పంచదార, జీడిపప్పు, ద్రాక్ష ఉన్నాయి. వాటిని తీసుకురా! సీసాలో నెయ్యి ఉంది, గిన్నెలో పాలు ఉన్నాయి, వాటిని కూడా తీసుకురా!'' అంది అమ్మ. చెప్పినవన్నీ తీసుకుని వచ్చింది మానస.

అమ్మ గ్యాస్‌పొయ్యి వెలిగించింది. దానిమీద గిన్నె పెట్టి అందులో నెయ్యి వేసింది. జీడిపప్పు, ద్రాక్ష అందులో వేయించింది. పక్కకు పెట్టింది. సేమియాను కూడా దోరగా వేయిస్తూ ఉంది. ''వీటిని ఎందుకు వేయించాలమ్మా?'' అని అడిగింది మానస. ''వీటిని వేయించకుండా ఉడికిస్తే పాయసం జిగురుగా ఉంటుంది. ముద్ద అయిపోతుంది. రుచి కూడా అంత బాగుండదు. పాయసం రుచిగా ఉండాలంటే వీటన్నింటినీ ముందుగా వేయించుకోవాలి,'' అని అంది అమ్మ. వేయించిన సేమియాను పక్కకు పెట్టింది.

పాలగిన్నెను స్టౌమీద పెట్టింది. పాలు మరిగాక సేమియాను అందులో వేసింది. అవి ఉడుకుతూ ఉన్నాయి. ఏలకులను ఒలిచి గింజలను పొడిగాచేయమని చెప్పింది. మానస వాటిని పొడిగా చేస్తూ, ''ఈ పొడి ఎందుకు వేస్తారమ్మా?'' అని అడిగింది. ''పాయసం ఘుమఘుమలాడాలంటే ఏలకుల పొడి వెయ్యాలి,'' అంది అమ్మ. ''వేస్తే పాయసం బాగుంటుందా?'' అంది మానస. ''తినబోతూ రుచి అడగడమెందుకు?'' అంది అమ్మ.

సేమియా, పాలలో బాగా ఉడికింది. అందులో పంచదార వేయమని మానసకు చెప్పింది, వాళ్ళ అమ్మ. వేసిన పంచదారను గరిటెతో కలపమంది.

కాసేపయాక వేయించిన జీడిపప్పు, ఎండుద్రాక్షపళ్ళు వేసింది. చివరగా ఏలకుల పొడి, నెయ్యి వేసి కిందికి దించి పెట్టింది. ''అబ్బా! పాయసం ఘుమఘుమలాడుతూ ఉంది,'' అంది మానస. ''చూశావా, పాయసం చేయడం ఎంత తేలికో!'' చెప్పింది అమ్మ.

“అమ్మ పాయసం చేసిందోచ్... పాయసం చేయడం నాక్కూడా తెలిసిందోచ్!” అంటూ మానస, హాల్లోకి పరుగెత్తుకొని వచ్చింది. విషయం అందరికీ చెప్పి బయటికి వెళ్లింది.

మానసకు ముంతాజ్, జాన్, నళిని, నాగూర్ మంచి స్నేహితులు. మానస వాళ్ళందరినీ ఇంటికి పిలుచుకొని వచ్చింది.

కప్పుల్లో వేడి వేడి పాయసాన్ని తీసుకొని వచ్చింది అమ్మ. అందరికీ తలొక కప్పు ఇచ్చింది. అందరూ పాయసం తింటూ, ‘పాయసం భలే రుచిగా ఉంది’ అన్నారు. “నేనూ, అమ్మా కలిసి చేశాం తెలుసా!” అంది మానస.

పాయసాన్ని తింటున్న ముంతాజ్, “దీన్ని మేము ఖీర్ అంటాం,” అంది. “రంజాన్ పండుగ రోజున మేము ఖీర్ తప్పకుండా చేసుకుంటాం,” మళ్లీ అంది, ముంతాజ్.

“మేము కూడా క్రిస్మస్ పండుగకు తప్పకుండా పాయసం చేసుకొంటాం!” అన్నాడు జాన్.


“ప్రతి పండుగకూ మేము తప్పకుండా పాయసం చేసుకుంటాం,” అంది నళిని. అందరూ పాయసం తింటూ కబుర్లు చెప్పుకొంటూ చాలాసేపు హాయిగా గడిపారు.



## ఇవి చేయండి



### I వినండి - ఆలోచించి చెప్పండి




(అ) పాఠంలో ఉన్న చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏం చేస్తున్నారు?

(ఆ) మీ అమ్మ చేసే వంటకాలలో మీకు ఏది బాగా నచ్చుతుంది? ఎందుకు?

(ఇ) మీ ఇంట్లో చేసుకొనే మీకిష్టమైన వంటకం ఏది? దాన్ని ఎలా తయారుచేస్తారో చెప్పండి.

### II చదవండి - అర్థం చేసుకొని చెప్పండి - రాయండి



**(అ) పాఠం చదవండి. కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి. రాయండి.**

1. మానస పాయసం చేసుకుందామని అమ్మను ఎందుకు అడిగింది?
2. పాయసం చేయడానికి అమ్మ మానసను ఏమేమి తీసుకురమ్మంది?
3. అమ్మ పాయసం ఎలా చేసింది?
4. మానస స్నేహితులు పాయసాన్ని ఎప్పుడెప్పుడు చేసుకుంటామని చెప్పారు?

**(ఆ) కింది వాక్యాలను చదవండి. పాఠం చదివి పాయసం చేసే విధానాన్ని వరసక్రమంలో రాయండి.**

1. పంచదార వేసి కలిపింది.
2. అమ్మ జీడిపప్పు, సేమియా వేయించింది.
3. సేమియా పంచదార, నెయ్యి, జీడిపప్పు, ఎండుద్రాక్ష తెచ్చింది మానస.
4. పాయసంగిన్నె దించిపెట్టింది.
5. సేమియాను పాలతోపాటు ఉడికించింది.

© SCERT not to be republished

(ఇ) పాఠం చదవండి. పాఠంలోని ె, ే, ై, ొ, ో, ౌ పదాలను గుర్తించి రాయండి. ఇతర పాఠాలలోంచి కూడా రాయండి.

| ె | ే | ై | ొ | ో | ౌ |
|---|---|---|---|---|---|
| | | | | | |

## III రాయండి



(అ) ఆకుకూరతో పప్పు చేయడానికి కావాల్సిన పదార్థాలేమిటి? తయారుచేసే విధానాన్ని రాయండి.

(ఆ) మీరు జరుపుకొనే పండుగను గురించి రాయండి. ఆ పండుగరోజుల్లో చేసుకొనే వంటకాలను గురించి రాయండి.

## IV పదజాలం

(అ) కింద గీత గీసిన పదాలు ఆధారంగా వ్యతిరేకభావం వచ్చేలా వాక్యాలను తిరిగి రాయండి.

ఉదా: నా దగ్గర పొడుగు పెన్సిలు ఉంది.

నా దగ్గర పొట్టి పెన్సిలు ఉంది.

1. మా ఊరు ఇక్కడికి చాలా దూరం.

.......................................................................................................

2. మంచం మీద పిల్లి ఉంది.

.......................................................................................................

3. ఇడ్లీలు వేడిగా ఉన్నాయి.

.......................................................................................................

4. పాయసం చేయడం చాలా సులభం.


.......................................................................................................

వాక్యాలలో వ్యతిరేకభావం రావడానికి ఏం మార్పు జరిగిందో చెప్పండి.

© SCERT not to be republished

**(అ) కింది వృత్తంలో ఉన్న పదాన్ని చదవండి. ఆ పదానికి సంబంధించిన పదాలు రాయండి.**

**ఆ పదాలను ఉపయోగించి ఒక పేరా రాయండి.**




..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

## V సృజనాత్మకత



**(అ) కింది గేయాన్ని పొడిగించండి.**

తియ్యతియ్యటి పాయసం

పసందైన పాయసం

..........................................

..........................................



## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



**(అ) కింది ఆహారపదార్థాలను ఉర్దూ/హిందీ/తమిళం/కన్నడ భాషలలో ఏమంటారో తెలుసుకొని రాయండి.**

పాయసం : ......................................................

అన్నం : ......................................................

మజ్జిగ : ......................................................

పాలు : ......................................................

బియ్యం : ......................................................

వంకాయ : ......................................................

**(ఆ) మీ మిత్రుల ఇళ్లల్లో పండుగలు / శుభకార్యాలు జరిగినప్పుడు ఏ ఏ వంటకాలు చేస్తారో తెలుసుకొని రాయండి. మీ పండుగలలో / మీ ఇంట్లో జరిగే కార్యక్రమాల్లో కూడా వీటినే తయారుచేస్తారా? దీన్ని గురించి మీరు గ్రహించిందేమిటో చెప్పండి.**

©SCERT not to be republished

(ఇ) నూనె / నెయ్యి వాడకుండా, వండకుండా తయారుచేసే ఆహార పదార్థాలు ఏవి? వాటిలో ఏదైనా ఒకదాన్ని గురించి ఎలా తయారు చేశారో తెలుసుకొని రాయండి. దీనివల్ల కలిగే ప్రయోజనాలను తెలపండి.

## VII భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది వాక్యాలను చదవండి. గీత గీసిన పదాలు దేన్ని గురించి చెబుతున్నాయో గమనించండి.

1. పావని పాట పాడుతున్నది.
2. పిల్లి ఎలుకలను తింటుంది.
3. మామయ్య తోరణాలు కట్టాడు.
4. ఉగాదినాడు సిద్ధాంతిగారు పంచాంగపఠనం చేశాడు.
5. వాల్మీకి రామాయణం రచించాడు.
6. నేను కొత్తబట్టలు కట్టుకున్నాను.

గీత గీసిన పదాలు ఎవరెవరు ఏయే పనులు చేశారో చెబుతున్నాయి కదా! ఇలా పనిని తెలిపే పదాలను **"క్రియాపదాలు"** అంటారు.

(ఆ) పాఠంలోఉన్న క్రియాపదాలను గుర్తించి రాయండి.

| | | |
|---|---|---|
| .............................. | .............................. | .............................. |
| .............................. | .............................. | .............................. |
| .............................. | .............................. | .............................. |
| .............................. | .............................. | .............................. |
| .............................. | .............................. | .............................. |
| .............................. | .............................. | .............................. |



### నేనివి చేయగలనా ?



| | |
|---|---|
| 1. పాయసం తయారీని గురించి చెప్పగలను. | ఔను / కాదు |
| 2. పాఠాన్ని ధారాళంగా చదవగలను. | ఔను / కాదు |
| 3. మేము జరుపుకొన్న పండుగను గురించి, వండుకొనే వంటకాలను గురించి రాయగలను. | ఔను / కాదు |
| 4. పాయసం తయారీని గురించి గేయం రాయగలను. | ఔను / కాదు |

© SCERT not to be republished

యూనిట్ 1

# పాపం గోపి !

చదువు - ఆనందించు




గోపి రైలులోని ఒక బోగీలోకి ఎక్కాడు. రద్దీ ఎక్కువగా ఉంది.
సీటు దొరకలేదు. ఒక ఉపాయం ఆలోచించాడు.






జనమంతా భయపడి తమ సామానులతో కిందికి దూకేశారు.






ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ


అప్పుడే తెల్లవారిపోయిందే!
“బాబూ! ఇలా రా!
ఓ కప్పు కాఫీ ఇవ్వు!”
రైలు తొందరగానే వచ్చేసిందే!
“రైలేమిటి! రావడమేమిటి!
ఈ బోగీలోకి పాము వచ్చిందట!
దీన్ని ఇలాగే వదిలేసి రైలు రాత్రే
వెళ్లిపోయింది.”

పాపం గోపీ!